ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా




2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అంబేడ్కర్ అభయ హస్తం ఎక్కడ..!?



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 129 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 07 మే 2025



## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

### ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై

# సీఎం సమీక్ష !



**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాబోయే 50 సంవత్సరాల అవసరాలను తీర్చడానికితగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర రోడ్లు, జంక్షన్లు వాటి మధ్య కనెక్టివిటీని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను సమీక్షించిన ముఖ్యమంత్రి, పలు మార్పులను సూచించారు.రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అంశాలపై రోడ్లు, భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం,

వివరాలు 2లో

### పహల్గామ్ దాడి..

# మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, 6(పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నా రని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం

వివరాలు 2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించి నట్టు– మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు

వివరాలు 2లో




### హోంశాఖ ఆదేశాలతో

# నేడు మాక్ డ్రిల్

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహణ**

**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం

వివరాలు 2లో

### కాంగ్రెస్ ఖేల్ ఖతం..

# దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



**రాజన్నసిరిసిల్ల,6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసి ఒదని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్,

వివరాలు 2లో



## సీఎం రేవంత్‌కు సరస్వతీ పుష్కరాల ఆహ్వానం

**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల ఆహ్వానం అందింది. పుష్కరాల్లో పాల్గొనాల్సిం దిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ ఆహ్వానం అందిం చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి జూబ్లీ హిల్స్ నివాసంలో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎ మ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కి మంత్రి ఆహ్వానం అందించారు. ఈనెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పా టు జరిగే భూపాలపల్లి జిల్లా కాళే శ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా చేస్తున్న ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడి గి తెలుసుకున్నారు.

### రేవంత్ రెడ్డివి దివాళాకోరు

# రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు–చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా

వివరాలు 2లో

### బిఆర్ఎస్ అభివృద్ధి

# గాలి బుడగ

- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల



**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):** గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీ ఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా

వివరాలు 2లో

## ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

(మొదటి పేజీ తరువాయి)

జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపా ట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికా రులకు తెలిపారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. రహదా రులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు. ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు– 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ– డ్రిల్ నిర్వహించనున్నారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

### - బిఆర్ఎస్ లాగా బుకాయించడం రాదు

### - ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి

**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు– కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభ లో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి పేర్కొన్నారు.

## సియుఇటి- యుజి పరీక్షలు వాయిదాకు మొగ్గు

**న్యూఢిల్లీ,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** సియుఇటి – యుజి పరీక్షలను వాయిదా వేయాలని నేషనల్ –టె–స్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) భావిస్తున్నట్లు– సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. షెడ్యూల్ ప్ర కారం ఈ పరీక్షలు మే 8 నుండి జూన్ 1 వరకు, భారత్ సహా వివిధ దేశాలలో పలు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది. సమన్వయ సమస్యల కారణంగా వాయిదా వేసినట్లు– సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి వుందని ఆ వర్గాలు తెలిపాయి. యూనివర్శిటీ–ల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తుంది. నీట్ తర్వాత, దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద ప్రవేశపరీక్ష. భారతదేశంలోని కేంద్ర, రాష్ట్ర, డీమ్డ్ మరియు ప్రైవేట్ యూనివర్శిటీ–ల్లో ప్రవేశం కోసం ప్రతి ఏడాది సుమారు 13 లక్షలకు పైగా విద్యార్థులు సియుఇటి పరీక్షల కోసం నమోదు చేసుకుంటారు.

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటి మనిషి

(మొదటి పేజీ తరువాయి)

తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా. మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవు పలికారు. ఉద్యో గుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నిం చారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమా నపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చేప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు

## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

**హైదరాబాద్, 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.



# నియోజకవర్గ ప్రజలు ఆర్థిక వృద్ధి, ఆయురారోగ్యాలతో ఉండాలి



**పరకాల, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గ ప్రజలు దుర్గామాత ఆశీస్సులతో ఆర్థికవృద్ధి, ఆయురారోగ్యాలతో ఉండాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. మంగళవారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం ఎల్గూర్ స్టేషన్ గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మన్ గుగులోత్ రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు దుర్గమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా నాయకులు ఋగ్వేద్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి కాంతి,ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్,యూత్ నాయకులు ఆగపాటి రామకృష్ణ, గీసుకొండ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సంగెం మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కందికొండ సన్నీ, మండల నాయకులు కత్తి నరేష్ తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కోతి రాంపూర్ వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి...

- మాసం గణేష్ 9వ డివిజన్ బిజెపి నాయకులు...



**కరీంనగర్,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని సుజుకి షోరూం వద్ద గల యూటర్న్ వద్ద నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రోజున 9వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలపై గతంలో అనేక ఫిర్యాదులు చేస్తే అక్కడి ప్రాంతంలో జీబ్ర లైన్స్ వేశారు. కానీ రాత్రుళ్ళు అవి కనపడక స్పీడ్ గా వస్తున్న వాహనాల వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వివరించారు. ఇటీవల జరిగిన అక్కడ జరిగిన ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రధానంగా ఈ ప్రాంతం మీదుగా హైదరాబాద్, వరంగల్ లకు అనునిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతాయని, అయితే వాహనాలు స్పీడ్ గా రావడం, యూటర్న్ వద్ద తగిన ప్రమాద నివారణ చర్యలు లేకపోవడంతో ఈ ప్రాంతం యాక్సిడెంట్ స్పాట్ గా మారిందన్నారు.. ముఖ్యంగా రాత్రి వేళలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే ఇక్కడి ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించడానికి, స్పీడ్ లిమిట్ పెట్టడంతోపాటు ప్రమాదా నివారణకు బ్లింకింగ్ లైట్స్, స్టాపర్లు, స్పీడ్ బ్రేకర్లు , తగిన సూచికలు ఏర్పాటు చేయాలని కోతి రాంపూర్ తొమ్మిదవ డివిజన్ ప్రజల పక్షాన ఆయన కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత బంధు జాయింట్ యాక్షన్ (జెఏసి) కమిటీ ఏర్పాటు ...

- కన్వీనర్‌గా ఇంజెం వెంకట్ స్వామి



**జమ్మికుంట,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసినటువంటి దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు పెండింగ్ నిధులు మంజూరు చేయాలని ఈ సంవత్సరం జనవరి 28న ప్రభుత్వం అధికారికంగా సర్కులర్ జారీ చేసినప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి అధికారులు, ప్రజా నాయకులు ఈ పథకాన్ని అమలు కాకుండా లబ్ధిదారులకు అందజేయకుండా కాలయాపన చేస్తున్నారని దళిత 7బాధితులు మంది పడ్డారు.నియోజకవర్గం లో ఉన్న రెండో విడత లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టడానికి దళిత బంద్ జైంట్ యాక్షన్ కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.జైంట్యాక్షన్ కమిటీ కన్వీనర్ గా ఇంజన్ వెంకట్ స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగారేణికుంట్ల సాగర్, అంబాల ప్రభాకర్,రామంచ భరత్, అంబాల మధునయ్య,గుండ్ల గణపతి,దళిత బంధు లబ్దిదారుల ఆయా మండలాల ఇన్చార్జిలుగా, కో కన్వీనర్లు, మహంకాళి రమేష్ (వీణవంక), మోరె శేఖర్ (జమ్మికుంట), రామంచ రాకేష్ (ఇల్లందకుంట), కోడెపాక రక్షిత్ (జమ్మికుంట),గాజుల కుమార్ (వీణవంక) బోగం మురళి (ఇల్లందకుంట),గంగారపు ప్రవీణ్ (జమ్మికుంట), అంబాల శంతన్ (హుజురాబాద్).

# సాధన కమిటీ పోరాటాల ఫలితమే ఆర్టిఐ ప్రధాన కమిషనర్ నియామకం

- వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్



**పరకాల, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతి ఒక్క సభ్యుల కృషి ఫలితమే సమాచార ప్రధాన కమిషనర్ నియామకం అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులకు పత్రికా ప్రకటన ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తూ పలుమార్లు పత్రిక సమావేశాలు మంత్రులకు రిప్రజెంటేషన్లు, ఇవ్వడం మూలంగానే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది అన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో హక్కుల పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ అభయ హస్తం ఎక్కడ..!?

- మాదిగలకు మంత్రి పదవి లేదు!
- నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ

**హనుమకొండ, మే 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అయినా దళితుల పరిరక్షణ కోసం ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ముఖ్యంగా అంబేద్కర్ అభయస్తం పథకం దళితులకు అందరి ద్రాక్ష అయిందని, అదేవిధంగా మంత్రివర్గంలో మాదిగలకు మంత్రి పదవి, ప్రభుత్వంలో నామినేట్ పోస్టులు కేటాయించలేదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ప్రభుత్వం పై మండి పడ్డారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా దళిత కుటుంబాలందరికీ అంబేడ్కర్ అభయ హస్తం అందేలా చూడాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న దళితబంధు పథకం లబ్ధిదారులు ఎంపిక జరిగిందని వెంటనే ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ రాసినటు వంటి ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ సాధించుకున్నామని, అంబేడ్కర్ కొన్ని వర్గాల వారికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోరుకునే విధంగా ఉండేవారని, ఆ యొక్క మహానుభావుడు పేరు మీద అంబేడ్కర్ అభయ హస్తం పెట్టడం చాలా సంతోషకరం కానీ గత ప్రభుత్వం దళితులు అభివృద్ధి చెందాలని దళిత బంధు పథకం కింద కొన్ని కుటుంబాలకు మాత్రమే ఇచ్చారే కానీ, కాంగ్రెస్ దళితుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం రూ. 12 లక్షల రూపాయలు ఇస్తామని మాటలు తప్ప, చేతలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.దళితుల ఓట్లను దండుకోవడం కోసం మరోసారి దళితులను మోసం చేస్తున్నదని, ఓడెక్కాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడ మల్లన్న అన్నట్టు ఉంది కాంగ్రెస్ పాలన అని ప్రభుత్వం పై మండి పడ్డారు. దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు తప్ప చేతలు లేవని, ఇప్పటికైనా దళితుల ఆర్థిక స్థితిని మెరుగు పరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అంబేడ్కర్ అభయ హస్తం దళితులకు అందేలా చూడాలని,దళితులకు, రాజీవ్ యువ వికాస్ పథకం ఎలాంటి CIBIL స్కోర్ లేకున్నా నాన్ లింక్డ్ స్కీమ్ ద్వారా అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని,సాధ భైనామ ద్వారా అప్లై చేసుకున్నా రైతులకు ఉచితంగా పట్టాల పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్ హెచ్ పి ఎస్ నాయకులు, నేతలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో నాలుగు గేదెలు మృతి....

- చందయ్య పల్లిలో మిన్నంటిన రైతుల రోదనలు
- బాధిత రైతులను ఆదుకోవాలని మండల ప్రజల విజ్ఞప్తి





**జగిత్యాల జిల్లా,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్య పల్లిలో మంగళ వారం ఉదయం నాలుగు గేదెలు (బర్రెలు) విద్యుత్ షాక్ తో మృత్యు వాత పడ్డాయి. గేదెలను మంగళ వారం ఉదయం మేత కోసం మందకు తోల్క పోంగా చిన్నాపూర్ శివారులోని ఎనగంటి మల్లేశం పొలం వద్ద తెగి పడిన విద్యుత్ తీగలతో కరెంటు షాక్ తగిలి నాలుగు గేదెలు అక్కడి కక్కడే మృతి చెందాయి. బియ్యాల చంద్రయ్య, చల్ల భూమక్క, గాదె లచ్చయ్య, చల్ల లచ్చయ్య అనే నలుగురు రైతులకు చెందిన నాలుగు గేదెలు ఒకేసారి - ఒకేచోట కరంట్ షాక్ తగిలి పంట పొలాలలో మృతి చెందడం పట్ల ఆ రైతుల రోదనలు మిన్నంటాయి. వెటర్నరీ డాక్టర్ తిరుపతి గౌడ్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్ మ్యాన్ గిరి, చిన్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, బాధిత రైతులు, కారోబార్ శేఖర్, తదితరులు సందర్శించారు. పశు వైద్యాధికారి పంచనామ నిర్వహించారు. ఈ రైతులను ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తోటి రైతులు, బుగ్గారం మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# కరెంటు స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ అధికారులు



**టేక్మాల్, మే 06 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో నిత్యం రద్దీగా ఉండే పరిసర ప్రాంతంలో కరెంటు స్తంభం తో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. స్తంభానికి సపోర్ట్ గా ఉండవలసిన వైరు గత కొన్ని రోజుల కింద తేగి పోవడంతో అదే వైర్ ను స్తంభానికి పైనుంచి కింది వరకు రింగుల చుట్టి వదిలేశారు. విద్యుత్ శాఖ అధికారులు. అకాల వర్షాల కారణంగా గాని. ప్రమాదవశాత్తు కరెంటు ఉన్న వైరు దానికి తాకడం వలన గాని కరెంటు సప్లై అయితే అక్కడున్న ప్రాంత ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని విద్యుత్ శాఖ అధికారులకు తెలిసిన వారికి ప్రజల ప్రాణాలతో అవసరం లేనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగాకు మనమత్తులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇంతకు అధికారులు స్పందిస్తారా వేచి చూడవలసిందే.



# మోతీలాల్ నెహ్రూకు నివాళులు అర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ స్వతంత్ర పూర్వజాతీయ అధ్యక్షుడు, ప్రఖ్యాత లాయర్, భారత ప్రథమ ప్రధాని డాక్టర్ జవహర్ లాల్ నెహ్రూ తండ్రి, మోతిలాల్ నెహ్రూ జయంతిని ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మోతీలాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇతర ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కురవి మండల అధ్యక్షులుగా భూక్య కిషన్ నాయక్



భూక్యా కిషన్ నాయక్



**కురవి, మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కురవి మండలం నూతన మండల అధ్యక్షునిగా బలపాల లింగ్యాతండ గ్రామానికి చెందిన భూక్యా కిషన్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గా మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కోడి రామకృష్ణ ను ఎన్నుకోవడం జరిగింది. మాపై ఎంతో నమ్మకంతో ఎన్నుకునందుకు రాష్ట్ర నాయకులు నల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్ల , చీకటి మహేష్ గౌడ్ , శ్యామ్ సుందర్ శర్మ , వద్దిరాజు రాంచందర్ రావు ,కొణతం పెంటయ్య , శ్రీరామోజు నాగరాజు , బుడిగ భద్రి గౌడ్ , బుక్క శంకర్రావు , మండల నాయకులకు బూతు అధ్యక్షులకు, మాకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు.

# కాజీపేట నూతన బస్టాండ్ నిర్మాణానికి మార్గం సుగుమమం

- ఫలించిన ఎంపీ డా. కడియం కావ్య కృషి
- బస్టాండ్ ఏర్పాటుకు స్థల కేటాయింపుకు సిద్ధమైన రైల్వే జిఎం
- కాజీపేట బస్టాండ్ నిర్మాణ స్థలానికి ప్రత్యన్మయ స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన జిఎం
- మడికొండలో ప్రత్యన్మయ భూమిని గుర్తించి రైల్వే కు కేటాయించడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం
- వరంగల్ ఎంపీ ప్రత్యేక చొరవతో ఫాతిమా బ్రిడ్జ్ పనుల్లో వేగం



**హనుమకొండ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ కు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి మార్గం సుగుమమైంది. కాజీ పేట బస్టాండ్ నిర్మాణం కొరకు స్థల కేటాయింపు విషయంలో త్వరి తగతిన నిర్ణయం తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు రైల్వే జీఎం కాజీపేట బస్టాండు నిర్మాణం కోసం రైల్వేల ద్వారా కేటాయింపబడ్డ స్థలానికి ప్రత్యాన్మయంగా అంతే విలువైన భూమిని కేటాయించాలని జీఎం కోరిక మేరకు ఎంపీ ప్రత్యేక చొరవతో మడికొండలోని ప్రభుత్వ భూమిని కేటాయించారని ఎంపీ వివరించారు. కాజీపేట లోని ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను పలుమార్లు కోరడంతో ఇప్పుడు ఆ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ వివరించారు.





## తొర్రూరు అతిథి గృహం ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

**తొర్రూర్ ప్రతినిధి,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణ అతిథి గృహం సమీపంలో తొర్రురు పురపాలక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రసంగిస్తూవేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నిరాశ్రయులు, వృద్ధులు, రోడ్డుపై నివసించే వారికి రాత్రిపూట ఉష్ణత కలిగించే వసతి అందించాలనే న్యాయ సంకల్పంతో ఈ చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం శ్రామికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంది. స్థానిక సంస్థల భాగస్వామ్యంతో అందరికీ రక్షణ కలిగించేందుకు ఈ చర్యలు చేపడుతున్నాం అని తెలిపారు.తదుపరి వారు మాట్లాడుతూ, పౌరులు కూడా ఈ ప్రయత్నానికి సహకరించాలని, అలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నాను. ఇది కేవలం ప్రభుత్వం ఒంటరిగా చేయగలిగేది కాదు అని మన సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా భావించి ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలి, అవసరమైన వారికి సమాచారం ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వం మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్యతో పాటు వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇబ్బంది వాలంటీర్లు తదితరులు హాజరయ్యారు.

## నూతన సీఐని కలిసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్



**నర్సంపేట, మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, కుంభం కోమల్ రెడ్డి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ ఉన్న విద్యార్థినికి చూపించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థిని ప్రోత్సహించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి లండన్ వెళ్లడానికి అవసరమైన రూ.70 వేల విలువైన విమాన టికెట్ అందజేసిన ఎమ్మెల్యేఖండాంతరాలు దాటి చదువుకొని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాగా భారతదేశానికి ఖ్యాతి తీసుకురావాలని సూచించిన ఎమ్మెల్యే ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి అండగా నిలవడంలో ముందుంటారని మరోసారి నిరూపించుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థినిని ప్రోత్సహించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి కి లండన్ లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి దేశాలకు వెళుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి వచ్చింది.ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుండే ఎమ్మెల్యే మేడిపల్లి శతాక్షికి ఆర్థిక సహకారం అందజేయాలని నిర్ణయించుకున్నారు.మంగళవారం కరీంనగర్ లోని తన నివాసంలో శతాక్షిని అభినందించి, స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ. 70 విలువైన విమాన టికెట్ ను అందజేశారు. ఖండాంతరాలు దాటి చదివి, నిర్మాత అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు.విమాన టికెట్ను అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు.కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.

## బిజెపి గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎంఆర్ఓకి వినతి



**గంగాధర, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించినందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగొన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలిగించింది. ఐ ఎస్ ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడ సైన్యం ఆదేశాలు మేరికే ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది అంతేకాదు ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయి. అన్నారుజిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన విధంగా. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఇది చాలా సున్నితమైన అంశం. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా. స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటుందని మేము విశ్వసిస్తున్నాం. ఇది ప్రజలు నమ్మకాన్ని పెంచుతుంది మరియు భద్రత సమస్యలను ముందే గుర్తించే సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆశిస్తున్నాం.ఈ కార్యక్రమంలోదజిల్లా కోశాధికారి వైదరామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుం నారాయణ, కోలా అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,వోడ్నాల రాజు,ఆకుల మనోహర్ సర్వ్ శ్రీనివాస్, అర్ష రాజు,దాసరి ఆంజనేయులు, శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్, గాలి పెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్ తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కి బాయ్ బాయ్

● కాంగ్రెస్‌లో పలువురు నేతల చేరిక...







**తిమ్మాపూర్,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో చైర్మన్ తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోచేరారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, రామకృష్ణ కాలనీ తాజా మాజీ సర్పంచ్ మీసాల అంజయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య యాదవ్, రామకృష్ణ కాలనీ ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డితోపాటు వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ వర్గాలు నూతన ఉత్తేజం తో ముందుకు దూసుకెళ్తాయిని పలువురు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్,పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, మామిడి అనిల్, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

● సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహాదేవ్



**కురవి, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ బేతమల్ల సహదేవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొరవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన నిరుపేద జర్నలిస్టులందరికీ గత ప్రభుత్వాలు ఇంటి స్థలంతో పాటు గృహాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాయని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇస్తామని కాలయాపన చేసి జర్నలిస్ట్ లను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అయన కోరారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం ముందు ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఆ క్రమంలో రాంచంద్రునాయక్ సంఘీభావం తెలిపిన అయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి డోర్నకల్ నియోజకవర్గంలో గెలుస్తే ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలుపొందిన డా. రాంచంద్రునాయక్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని సహదేవ్ కోరారు ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ అనుగోజు పూర్ణచందర్రావు, గండమాల రోషయ్య, పొన్నెబోయిన వెంకన్న, కమాటం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడి... నగ్నంగా ఊరేగింపు

● నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: రవి రాజ్ రాథోడ్






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మే 6,(పిసిడబ్ల్యూ న్యూస్):** మతిస్థిమితం లేని దళిత యువకుడి పై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ అన్నారు. మంగళవారం కీసరలోని స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగం కులానికి చెందిన మతి స్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ బి ఎం ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రవి రాజ్ రాథోడ్ హెచ్చరించారు.

## గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో తడిచిన ధాన్యం కేంద్రాలను బీజేపీ పరిశీలన

**గంగాధర, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షాల వల్ల తడిచిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ రోజు బీజేపీ గంగాధర మండల పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి వైద రామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూఅకాల వర్షాల వల్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన ఏర్పాట్లు లేకపోవడం, కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరుగడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. నిన్నటి వర్షాలతో అనేక మంది రైతుల ధాన్యం తడిచిందని, ఇది ప్రభుత్వ విఫలతకే నిదర్శనమని విమర్శించారు.తడిచిన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: జిల్లా కోశాధికారి వైద రామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్,మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తుం నారాయణ,కోల అశోక్,దళిత మోర్చా జిల్లా ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,మండల ఉపాధ్యక్షులు రాజి రెడ్డి, వోడ్నాల రాజు, ఆకుల మనోహర్,సర్వ్ శ్రీనివాస్, అర్ష రాజు, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్,గాలి పెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, చిందం ఆంజనేయులు,దయ్యాల ప్రణయ్,కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, కట్ల శ్రీనివాస్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి...

- యువతకు ప్రాధాన్యం
- పదవుల భర్తీలో సమతుల్యత
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**తిమ్మాపూర్,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పార్టీని పటిష్టపర్చడంలో భాగంగా అవసరమైతే చేర్పులు,మార్పులు తప్పవన్నారు. పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియాకమాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. పార్టీని బలహీనపర్చే చర్యలకు ఎవరూ పూనుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ (తిమ్మాపూర్ ), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్ (శంకరపట్నం),ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి(బెజ్జంకి),కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకుంట), బెజ్జంకి మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతరవేణి పోచయ్య ముదిరాజ్, మానకొండూర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర(మానకొండూర్ ), జ్యోతి (ఇల్లంతకుంట ), పార్టీ నాయకులు పసుల వెంకట్, గుడిసె అయిలయ్య యాదవ్, లింగాల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అట్ల అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, ఆశిక్ పాషా, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునిల్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కోండ్ర సురేష్, కనకం అశోక్, పెంచాల రాజయ్య, కనకం కుమార్, బుర్ర శ్రీకాంత్,అక్కరవేణి రమేశ్, బండి మల్లేశం,సాయిరి దేవయ్య, బోళ్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాత ఆగం...

- కాంటాల కోసం రైతుల పడిగాపులు
- కొనుకోలు కేంద్రాల్లో వేధిస్తున్న గన్నీ బ్యాగుల కొరత, లారీ కేటాయింపులు
- తరుగు పేర మిల్లర్ల నిలువు దోపిడీ
- అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నా సర్కార్ బేఖాతర్
- వడ్లు కొనుగోలు వెంటనే వేగవంతం చేయాలి: మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్





**గంగాధర,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆరుగాలం కష్టపడి పంటసాగు చేసిన రైతులకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయని, పంటసాగు ప్రారంభం నాటి నుంచి పంటను విక్రయించే వరకూ అన్నదాత పడరాని పాట్లు పడుతున్నడని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండలంలోని మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లాల్లో నిల్వ ఉన్న వడ్లను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు పంటలు నానే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పంటల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని,పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లు అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం,ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని సుంకె తెలిపారు. తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు.వివిధ కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల నష్టాలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.

# రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు...

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**జమ్మికుంట,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బలహీనవర్గాల మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రివ పొన్నం ప్రభాకర్ కు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మంగళవారం రోజున ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి 9 సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధికి నోచుకోలేదని గతంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించారని ప్రైవేట్ డ్రైవర్ల మరియు కండక్టర్లను పెట్టి నడిపించినప్పటికీ ప్రైవేట్ డ్రైవర్లకు డ్రైవింగ్ సరిగ్గా రాక చాలా బస్సులు యాక్సిడెంట్ గురైనయని చాలామంది చనిపోయారని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు సమ్మె నడిపిస్తున్న కాలంలో డ్రైవర్స్ కండక్టర్, మరియు ఆర్టీసీ ఆల్ యూనియన్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విరమించి మీరు డ్యూటీ లలో ఎక్కకపోతే మీ ఉద్యోగాలు తీసేస్తానని బెదిరించారు బూటకపు హామీలు ఇచ్చి వారిని మోసం చేశారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందని మహిళా సోదరీమణుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఖరబైన బస్సులను పక్కనపెట్టి ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులతో పాటు ఎలక్ట్రికల్ బస్సులను నూతనంగా కొనుగోలు చేయడం జరిగింది తమ సంక్షేమం కోసం గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక తమ ఇబ్బందుల పాలవుతున్నామని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అన్ని సంఘాల నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే సానుకూలంగా స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న అన్ని యూనియన్ ల నాయకులతో మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మీరు అధర్యపడవద్దని తను ఆర్టీసీ అభివృద్ధి కోసం రవాణా శాఖ మంత్రిగా 24/7 పనిచేస్తున్నానని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ అభివృద్ధి పథంలో నడుస్తుందని సమ్మె చేస్తే ఇబ్బంది అవుతుందని తెలుపగా సమ్మె చేయబోమని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని యూనియన్ ల నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు తెలిపారు.





## పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక ఎమ్మెల్యే

- త్వరలో నూతన వసతులు ఏర్పాటు చేస్తానని యశస్విని రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బస్టాండ్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి అక్కడి పరిసరాలను కూడా సందర్శించారు. అనంతరం ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సౌకర్యాల లోపాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు తాగునీరు సౌకర్యం లేకపోవడాన్ని, భద్రతా పరికరాలు లేకుండటాన్ని, కాంపౌండ్ వాల్ లేదంటూ గోడలేని స్థితిని ఎమ్మెల్యే వివరించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.త్వరలోనే పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం అని స్పష్టం చేశారు.అలాగే, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిరక్షణకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ తనిఖీలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు. ప్రయాణికులు ఎమ్మెల్యే స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా స్పందించి పరిష్కారం వాగ్దానం చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు..

## వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ బృందానికి అభినందనలు

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నర్సంపేట, మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతంగా నిర్వహించినందుకు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ అవకాశం ఉమ్మడి వరంగల్ జిల్లాకు కల్పించినందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, మాజి కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తో కలిసి కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

## మద్యం షాపులో చోరీ

**రామన్నపేట మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల గ్రామానికి చెందినా కోనేటి ఎల్లయ్య తండ్రి రాములు గత సంవత్సరం నుండి రామన్నపేట లో బస్ స్టాండ్ దగ్గర ఉన్న లక్ష్మి వైన్స్ ను నడుపుతున్నాడు. తేది 05.05.2025 రోజు రాత్రి 10.00 గంటల సమయం లో క్యాస్ కౌంటర్ లో రెండు రోజులుగా అమ్మిన మద్యం డబ్బులను పెట్టి తాళ్ళం వేసి ఇంటికి వెళ్ళిపోగా మరసటి రోజు తేది 06 రోజు ఉదయం అందజ 10.00 గంటల సమయం లో వైన్ షాపు ఓపెన్ చేసి చూడగా ఆ మొత్తం అమౌంట్ కనబడ లేదు కౌంటర్ వెనుక వైపు ఉన్న రూం లోకి వెళ్లి చూడగా ఆ రూం యొక్క వెంటి లేటర్ ను పగులగొట్టి ఉన్నది ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వైన్ షాపు లోకి వచ్చి క్యాష్ కౌంటర్ లో ఉన్న డబ్బులను తీసుకోని తీసుకోని వెళ్లి పాయినారు అని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని ఎస్సై పి. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు. క్యాష్ కౌంటర్ లో ఉన్న డబ్బుల వివరాలు తెలియవలిసి ఉన్నది.

# వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్‌లో బీజేవైఎం భారీ ర్యాలీ...

**● ముస్లింలకు మేలు చేసే వక్ఫ్ పై కొందరిది అనవసర రాద్ధాంతం ● ఇన్నేళ్లు వక్ఫ్ బోర్డు ఎవరి సంక్షేమం ,అభివృద్ధి కోసం పనిచేసింది.?**

**● వక్స్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజానికి ప్రయోజనం... ● మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి.. ● బిజెపి జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి...**







**కరీంనగర్,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా నుండి తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్స్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమన్నారు. మరికొందరు వక్ఫ్ సవరణ బిల్లుపై పనిగట్టుకుని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. వక్స్ సవరణ చట్టం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి తప్ప , ఏలాంటి నష్టం లేదన్నారు. ముఖ్యంగా ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్స్ బోర్డు తో ఇన్నేళు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్స్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్స్ బోర్డు,లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్స్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్స్ కి సర్వక్కులు దార పోయడం నేడు శాపంగా మరి, అనేక సమస్యలకు మూలంగా నిలిచిందన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే, వక్స్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్స్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్స్ వక్స్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్స్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్స్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్స్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్స్ లాంటి చట్టం లేదనీ, కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్స్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్స్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్స్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్స్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్స్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్స్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్స్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్స్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్స్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్స్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్స్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్స్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్స్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో వక్స్ సవరణ జన జాగరణ అభియాన్ కన్వీనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, యువ మోర్చ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, శశిధర్ రెడ్డి ,నాయకులు పుప్పాల రఘు, నాగసముద్రం ప్రవీణ్ , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వీజ్ , బిజెపి, బీజేవైఎం నాయకులుఅశోక్,సంపత్,అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండి సాగర్,వినయ్,వంశీకృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

---

## మాజీ బిఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ ఆసిఫ్ హబీబ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక...

**తిమ్మాపూర్,మే06(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ మాజీ బి.ఆర్.ఎస్ పార్టీ కో ఆప్షన్ మెంబర్ ఆసిఫ్ హబీబ్ మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చేరడం జరిగింది. ఆసిఫ్ కి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తదుపరి ఆసిఫ్ హబీబ్ సంతోషం వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాలలో అంతిమ లక్ష్యం ప్రజల శ్రేయస్సు ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టడమే నా లక్ష్యం, కావున కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తానని ఆసిఫ్ హబీబ్ తెలిపారు.



---

## భూ భారతి చట్టం ఆధారంగా భూ సమస్యల పరిష్కారం

**● హనుమకొండ జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలోని సర్వాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు ● భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**పరకాల, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం ఆధారంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం సర్వాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాల లో భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు.ఈ రెవెన్యూ సదస్సులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుకు జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు అందించే విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో 1954లో కాస్ర పహాణి ద్వారా భూ రికార్డులకు సంబంధించి బేస్ డాక్యుమెంట్ ఉండేదన్నారు. 2020 లో ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేదిగా కొత్తగా తీసుకువచ్చిన ధరణి చట్టం ఉండాలి కానీ దాని ద్వారా భూ సమస్యలు ఇంకా ఎక్కువ అయ్యాయని అన్నారు. ధరణి చట్టం గ్రామాలలో భూ సమస్యలు కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైందన్నారు. గతంలో భూ రికార్డులలో పట్టాదారులు ఉన్నప్పటికీ ఖాస్తు కాలమ్ లో అనుభవదారు కాలమ్ ఉండేదన్నారు. ధరణి అమల్లోకి వచ్చిన తర్వాత అనుభవదారు కాలమ్ ను తీసేసారని అన్నారు. అనుభవదారు కాలమ్ తీసివేయడం పెద్ద తప్పిదమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రావడానికి రైతులు ప్రధాన భూమిక పోషించారని అన్నారు. పైలెట్ గా ఎంపికైన నడికూడ మండలంలో రైతులు సూచించిన సమస్యలను క్రోడీకరించి ఈ నెల చివరినాటికి ఈ గ్రామాలకు సంబంధించి భూ సమస్యలను తహసిల్దార్ ఆర్డీవోలు తగిన పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. సర్వేయర్లు లేకపోవడంతో అనేక చోట్ల సర్వే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీనిలో భాగంగానే ప్రత్యేకంగా సర్వేయర్లను నియమిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. 1954 లో వచ్చిన కాస్రా పహాని బేస్ గా ఉందో అదేవిధంగా భూభారతి చట్టం భూ సమస్యల నమస్కారానికి బేస్ గా ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకున్న రైతులకు వారి చుట్టుపక్కల ఉన్నవారికి నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారించి నెలాఖరు వరకు పరిష్కారమవుతాయన్నారు. పైలెట్ మండలంలో ఉన్న నడికూడ మండలంలో 90 శాతం వరకు భూ సమస్యలు నెలాఖరు వరకు పరిష్కారమవు తాయన్నారు. మిగిలిన 10 శాతం సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యలు ఉన్న రైతులు అర్జీలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, నడికూడ తహసిల్దార్ నాగరాజు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు, పాల్గొన్నారు.







---

## ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**● జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**నడికూడ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్ కవర్లను సరిపోను అందుబాటులో ఉంచామని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటపర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అధికారులు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు, నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు.అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 150 ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన ట్లు పేర్కొన్నారు. చౌటపర్తిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎనిమిది వందల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని, ఇంకా 600 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయను న్నట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో దాదాపుగా 50 శాతం పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సన్నధాన్యం విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేశామని, వారికి త్వరలోనే ప్రభుత్వం నుంచి బోనస్ డబ్బులు కూడా అందు తాయన్నారు. వర్షం, వాతావరణ పరిస్థితులను గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏమైనా తడిసిన ధాన్యం ఉన్నట్లయితే తొందరగా మిల్లులకు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాగా నాని ఉన్న దాన్యం సమస్య ఎక్కడ రాలేదన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. రెండు మూడు రోజులపాటు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ నాగరాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు
- మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య



**ఖానాపూర్, మే 06, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లో ఖానాపూర్ మండలం లోని పలు గ్రామాలలో వరి పంట నష్టపోయి రైతులను స్థానిక ఎంఎల్ఏ కార్లలో తిరుగుతూ ఫంక్షలకు హాజరవుతున్నారు కానీ రైతుల పొలాలను పరిశీలించేందుకు సమయం కేటాయించడం లేదు స్థానిక నాయకత్వం కనీసం రైతులను పరామర్శించి రైతులను ఓదార్చే పరిస్థితి లేకుండా సొంత వ్యాపారాలని చూసుకుంటున్నారు.స్థానిక రైతు వేదికలో కలెక్టర్ కి జరిగిన నష్టాన్ని నివేదిక ద్వారా ఇవ్వడానికి వెళ్తుంటే మా పార్టీ కార్యాలయంలో పోలీసుల పహారాలో మమ్మల్ని బయటికి రాకుండా చేశారు.ఇదే వేదికపై స్థానిక ఎమ్మెల్యే పంట నష్టం సర్వే చేయించి రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇస్తానని చెప్పి రైతులచే చప్పట్లు కొట్టించుకున్నాడు. నేటి వరకు ఒక ఎకరా కూడా సర్వే చేయకుండా తప్పించుకున్నాడు.పది రోజులలో రెండు పెద్ద వర్షాలు పడి రైతులు ఆగమాగం అవుతున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదికోతకొచ్చిన పొలాలలో నీరుచేరి కోతకు వీలు గాని సందర్భంలో రైతులను ఓదార్చని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం రైతులను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదు.గతంలో మా ప్రభుత్వ హయాంలో అధిక వర్షాలు పడడం వల్ల పంట నష్టపోయిన రైతులను ఓదార్చి మాజి శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శించి 15 రకాల పంటలకు 9 కోట్ల రూపాయలను పంట నష్టపరిహారం కింద రైతులకు చెక్ ల ద్వారా అందించడం జరిగింది. వీరికి రైతులపై ప్రేమ ఉంటే పాకాల వాగు పై ఉన్నటువంటి బ్రిడ్జి నుండి మంగళవారిపేట బ్రిడ్జి వరకు పంటను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరా ఒక్కంటికి 25 వేల రూపాయలు రైతు ఖాతాలో వేయగలరు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు నష్టం పరిహారం అందిస్తారో – బ్రోకర్ హామీలకు కేరాఫ్ అడ్రసుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పుకుంటారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.పంట నష్టపరిహారం ఇవ్వకుండా రైతుబంధు ఇవ్వకుండా సరైన దాన్యం పండక రైతులు అల్లాడుతుంటే వారిని కక్షగట్టి వేధించడం మా పార్టీ తరఫున ఖండిస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్,భూసా అశోకు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ పూలు, బంధారపు శ్రీనివాస్, నాగరాజు, రామస్వామి, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులుతో కలిసి డిఎఫ్ఓకు టీపీసీసీ సభ్యులు రామానంద్ వినతి





**నర్సంపేట, మే 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు మత్స్యకారులతో కలిసి డిఎఫ్ఓ వరంగల్ ని కలిసి వినతి పత్రాన్ని అందించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఖానాపూర్ మండలానికి చెందిన పాకాల సరస్సులో 12 గ్రామాలకు సంబంధించిన దాదాపు 200 కుటుంబాలు తమ కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవన ఉపాధి పొందుతున్నారని, గత 10రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలను పడుతున్న మత్స్యకారుల వలలను స్థానిక డి ఎఫ్ ఓ వరంగల్ ఆదేశాల మేరకు వలలను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగిందని, చేపలను పట్టే వలలను పట్టుకపోవడం వలన మత్స్యకారులు వారి ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని విషయాన్ని డి ఎఫ్ ఓ కి వివరించడం జరిగిందన్నారు, గతంలో మాదిరిగానే వారికి కేటాయించిన హద్దుల ప్రకారం వలలు వేసి చేపలు పట్టుకొని అవకాశాన్ని కల్పించాలని కోవడం జరిగిందని సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ వరంగల్ మత్స్యకారులకు గతంలో మాదిరిగాని చేపలను పట్టుకొనే అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్ శ్రీను, అల్లోరు,లక్ష్మినారాయణ, రమేష్, రాజేందర్, వెంకన్న, రమేష్,రాజు, యాకన్న, రవి,మల్సుర్, శ్యాంరాజ్, శేఖర్, వెంకటేష్, జితేందర్, వెంకన్న, రాజయ్య, కార్తీక్, బిక్షపతి,సారంగం, సారంగం,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపల్‌కి ప్రోత్సాహక నిధులు మంజూరు

**కోరుట్ల మే 05 (పీసీడబ్ల్యూ న్యూస్):**మెట్ పల్లి పట్టణంలో 90 శాతం పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభ కనబరి చినందుకు గాను మెట్ ప ల్లి మున్సిపా లిటీకి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ము న్సిపల్ అడ్మి నిస్ట్రేషన్,హైదరాబాద్ ప్రో త్సాహక నిధుల క్రింద రూ" 1.50 కోట్లు మంజూరు చేశారు. అందుకుగాను కోరు ట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి ము న్సిపాలిటీని ప్రత్యేకంగా సందర్శించి ము న్సిపల్ కమిషనర్ నీ మరియు మున్సి పల్ సిబ్బందిని సన్మానించడం జరిగి నది.జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్లలో మెట్ పల్లి మున్సిపాలిటీ ఆస్తి పన్ను వ సూలులో రాష్ట్రంలో ముందంజలో ఉ న్నందుకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్,హైదరాబాద్ చే ప్రోత్సాహక నిధులు మంజూరు అయి నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇ ట్టి నిధుల విడుదలకు కారణమైన కమి షనర్ ని,బిల్ కలెక్టర్లను ప్రత్యేకంగా అభి నందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇ లాగే కష్ట పడి ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్ర త్యేక గుర్తింపు తీసుకురావాలని కోరి నారు.



# మినీ ట్యాంక్ బండ్ వెళ్లే రహదారి(ఎల్‌వైఆర్ గార్డెన్) ఎదురుగా ఉన్న డివైడర్ను సవరించండి





- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్
- ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి



**తొర్రూర్ ప్రతినిధి,మే 6(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్, హనుమకొండ– ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారిలో గల తొర్రూరు రెవెన్యూ డివిజన్ మార్గం ద్వారానే వెళుతుంది జాతీయ రహదారి. తొర్రూరు పట్టణ కేంద్రంలో గల పాలకేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ రహదారి ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పట్టణం మధ్యలో డివైడర్ను ఏర్పాటు చేయలేదు. డివైడర్ను ఏర్పాటు చేసిన కొన్ని ప్రధాన దారులకు ఎదురుగా డివైడర్ను కట్ చేయకుండా నేరుగా వేసుకుంటూ వెళ్లారు. తొర్రూరు పట్టణ టిజిఎస్ ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కనే ఎల్ వై ఆర్ గార్డెన్ కు వెళ్లే ప్రధాన రహదారి అదే రహదారిలో తొర్రూరు పెద్ద చెరువు, అక్కడే సద్దుల బతుకమ్మ ఏర్పాటు దీనికి తోడుగా గత నాలుగు రోజుల క్రితం పెద్ద చెరువు కట్టను నూతన ట్యాంకు బండ్ ఏర్పాటు చేసేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారులు ఏర్పాటు చేసిన డివైడర్ను ఈ ప్రాంతానికి వెళ్లే పరిస్థితి లేకుండా ఉన్నదని మంగళవారం పట్టణ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర్ స్వామి 15 మీటర్ల డివైడర్ను సవరించాలని కోరారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏఈ ని పిలిచి డివైడర్ విషయాన్ని విన్నవించారు. ఈ విషయం ఏ ఈ జాతీయ రహదారుల వారి అనుమతి తీసుకోవాలని విన్నవించారు. అందుకు స్పందించిన స్థానికులు కొందరు ఒక పాఠశాల కి ఎదురుగా ఉన్న డివైడర్ను తొలగించేటప్పుడు అధికారంలో ఉన్న అప్పటి మున్సిపల్ అధికారులు ఎవరి అనుమతి తీసుకొని అర్ధరాత్రి వేళ డివైడర్ను తొలగించారని గుర్తు చేస్తున్నారు?. వ్యాపార సంస్థలు అడిగిన వెంటనే అర్ధరాత్రి సమయంలో జెసిబి, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఎలా తొలగించారని ప్రమాదాలు జరుగుతున్న ఈ డివైడర్ను సవరించాలని కోరినప్పుడు జాతీయ రహదారుల అధికారుల అనుమతి తీసుకోవాలని తెలపడం విడ్డూరంగా ఉందని కొందరు అప్పుడు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకని పేర్కొనడం విశేషం. ఎల్ వై ఆర్ గార్డెన్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఒకవైపు నుండి భారీ వాహనాలు, మరో పక్క నుండి ఆర్టీసీ బస్సులు, మరి ఇతర వాహనాలు వస్తున్నప్పటికీ అక్కడ ఏర్పాటుచేసిన హెూంగార్డు నిమ్మకుండి పోవడమే తప్ప వాహనాల నియంత్రణ చూడకుండా నిమ్మకొండిపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డివైడర్ సవరణ ను అధికారులు పట్టింపు చేసి మార్పు చేయాలని ఆ ప్రాంత వాసులు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

# జయలక్ష్మి సెంటర్ కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

- పబ్లిక్ టాయిలెట్‌తో పాటు కల్వర్టు పునర్ నిర్మాణం
- జూన్ పది లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే





**నర్సంపేట, మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని జయలక్ష్మి సెంటర్లోని వరమ్మతోట, 15వ డివిజన్,16వ డివిజన్ నాలుగో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న కల్వర్టు, మురికినీటి సమస్యను పరిష్కరించేందుకు జయలక్ష్మి సెంటర్లోని కూడలి వద్ద గల కల్వర్టును, డ్రైనేజీ ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం రౌతు కట్టుతో నిర్మించిన డ్రైనేజీ కల్వర్టులు శిథిలమైన తర్వాత నిర్మించిన కల్వర్టు హై లెవెల్ లో నిర్మించడం ద్వారా ఈ ప్రాంత ప్రజల ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని తక్షణమే ఈ కల్వర్టు డ్రైనేజీని శిథిలం చేసి జూన్ 10 లోపు పునర్నిర్మానం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఇంజనీర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు తాళ్ల పెల్లి శ్రీలత ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏ.ఈ రాజేష్ కుమార్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి 16 డివిజన్ ఇంచార్జి బాణాల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ ఎన్ ఎస్ సి ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్ కుమార్ 15 డివిజన్ యూత్ లీడర్ ఉప్పుల రాజేష్ , చింతల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కరీంనగర్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రత్యేక పూజలు

**పెద్దపెల్లి:మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణ కేంద్రంలోని మంకమ్మతోట పరిధిలోని శ్రీశ్రీశ్రీ.భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించిన, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు కరీంనగర్ 11 వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నార్మదా నర్సన్న, చేల్లోజీ రాజు, కొత్తూరి జగన్ గౌడ్, రాజేందర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు..

# లేడి అఘోరీపై అత్యాచారం కేసు నమోదు

**మల్దకల్:మే 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో లేడి అఘోరీ సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం, జైలులో ఉన్న అఘోరీకి మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా అఘోరీపై అత్యా చారం కేసు నమోదైంది. అఘోరీ పూజల పేరుతో కొండగట్టు ఆలయానికి తీసుకెళ్లి తనపై అత్యాచారయత్నం చేసినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే, తన అకౌంట్ నుంచి రూ.3 లక్షలను బలవంతంగా టాన్స్ఫర్ చేసుకుందని.. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు పేర్కొంది.

# కరీంనగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెన్షన్..



**కరీంనగర్ జిల్లా మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** టిపిసిసి యొక్క క్రమశిక్షణా చర్య కమిటీ, కరీంనగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ వివరణతో సంతృప్తి చెందలేదు మరియు మిమ్మల్ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ సహెూద్యోగులతో కరీంనగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రవర్తనకు సంబంధించి మీ మార్గాలను చక్కదిద్దుకోవడానికి పార్టీ మీకు తగినంత సమయం ఇచ్చింది. కానీ మీ వైఖరిలో మార్పు లేదు. అందుకే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కరీంనగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెన్షన్.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నారన్న ఆరోపణలపై పార్టీ క్రమశిక్షణ చర్యలలో భాగంగా సస్పెన్షన్ చేసినట్టు ప్రకటన విడుదల చేసిన క్రమశిక్షణ కమిటీ.





# కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.

# క్యాథరిన్ థెస్రాకు బంపర్ ఆఫర్




టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది.మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది.ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



# చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు.అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్

ప్రేమ పెళ్లి చేసుకున్ని మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్, లావణ్య అఫీషియల్ గా ప్రకటించేసారు. ఒక బ్యూటిఫుల్ పిక్ ని షేర్ చేసుకొని తాము అతి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్టుగా రివీల్ చేశారు. వరుణ్ కూడా 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను' అని క్యాప్షన్ పెట్టేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మొత్తనికి వరుణ్ తండ్రి కాబోతున్నాడు. మెగా ఫ్యామిలి లోకి మరో వారసుడు రాబోతున్నారు. మొన్నటి వరకు వైరల్ అవుతున్న ఈ వార్త కన్ఫర్మ్ అయ్యింది.

# ఎటకేలకు క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్

కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు- సమాచారం. ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్ నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో, సహనం కోల్పోయిన సోనూ పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. భాషపై తనకు కూడా అభిమానం ఉందన్నారు. కన్నడ భాషను తాను గౌరవిస్తానని చెప్పిన ఆయన.. ఆ అభిమాని తనను బెదిరించినట్లు- మాట్లాడటం నొప్పించిందన్నారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటుగా స్పందించారు.



# అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్



అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తేరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

